ప్రభుత్వాస్పత్రిలో ప్రసవాలు సంఖ్య పెరుగాలి

● కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సఖి కేంద్ర నిర్వాహకులతో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, డిసెంబర్ 17 : ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఎక్కువ ప్రసవాలు జరిగేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో వైద్య, ఆరోగ్య శాఖపై మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆశ కార్యకర్తలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఎక్కువ ప్రసవాలు జరిగేలా కృషి చేయాలని తెలిపారు. డీఎంహెచ్‌ఓ డాక్టర్ కోటాచలం, డిప్యూటీ డీఎంహెచ్‌ఓలు చంద్ర శేఖర్, డాక్టర్లు ఉమా మహేశ్వరి, నాజియా, జయమ నోహరి, శ్రీశైలం, అనిత రాణి, సతీశ్, నాగ రాజు పాల్గొన్నారు.

ఆర్డీఓ, సఖి కేంద్రాల్లో కలెక్టర్ తనిఖీలు

సూర్యాపేట ఆర్డీఓ కార్యాలయం, సఖి కేంద్రాల్లో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీలు చేసి రికార్డులను పరిశీలించారు. ఆర్డీఓ కార్యాలయంలో ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని ఆర్డీఓను ఆదేశించారు. అనంతరం సఖి కేంద్రాన్ని తనిఖీ చేశారు. సఖి కేంద్రం ద్వారా 1,288 కేసులు నమోదు చేయగా 981 కేసులు పరిష్కరించామని, 307 కేసులు వివిధ దశల్లో ఉన్నాయని సిబ్బంది కలెక్టర్‌కు వివరించారు. మహిళలకు స్కిల్ సెంటర్ ద్వారా శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. ఆ తర్వాత జిల్లాకు మంజూరైన కేంద్రీయ విద్యాలయానికి తాత్కాలిక భవనం కోసం కలెక్టర్ స్థానిక ఎస్వీ డిగ్రీ కళాశాలలో భవనాన్ని పరిశీలించారు. ఆర్డీఓ వేణుమాధవ్, ఎస్వీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్, సఖి కేంద్ర పరిపాలన అధికారి శైలజ, సుజాత, మానస తదితరులు పాల్గొన్నారు.

నాలుగు కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

సూర్యాపేట, డిసెంబర్ 17 : దోసపహాడ్ గ్రామంలో షార్ట్ సర్క్యూట్‌తో నాలుగు ఇండ్లు పూర్తిగా కాలిపోగా వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. ఆ బాధిత కుటుంబాలకు మంగళవారం పది వేల ఆర్థిక సహాయంతో పాటు నిత్యావరసర సరుకులు, దుప్పట్లను కలెక్టర్ అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 11న పెన్‌పహాడ్ మండలం దొసపహాడ్‌లోని జంగాల కాలనీలో విద్యుదాఘాతంతో నాలుగు గుడిసెలు పూర్తిగా కాలిపోవడంతో పాటు వస్తువులు దగ్ధమయ్యాయని తెలిపారు. బాధితులు కడమంచి సాయమ్మ, కడమంచి గంగమ్మ, పర్వతం ధనమ్మ, పర్వతం లక్ష్మమ్మలకు ఆర్థిక సాయం అందించినట్లు చెప్పారు. తాసీల్దార్ లాలు, ఆర్ఐ రజిత్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ సతీశ్ పాల్గొన్నారు.

కోమటిపల్లిలో పంచాయతీ ట్రాక్టర్‌కు మరమ్మతులు

నేటి నుంచి చెత్త సేకరిస్తామని అధికారుల వెల్లడి

పంచాయతీ ట్రాక్టర్ వద్ద ఎంపీఓ గోపి

అర్వపల్లి, డిసెంబర్ 17 : పల్లె ప్రగతిలో భాగంగా ప్రతి గ్రామానికి అందించిన ట్రాక్టర్లు, నిర్వహణ లేక మూలన పడ్డాయి. నిత్యం చెత్తనెత్తే ట్రాక్టర్లకు మరమ్మతులు చేయకపోవడంతో నిరుపయోగంగా మారాయి. దీంట్లో భాగంగా మంగళవారం నమస్తే తెలంగాణలో 'పైసా లేని పల్లెలు' కథనాన్ని ప్రచురించింది. దాంతో మండల పరిధిలోని కోమటిపల్లిలో దాదాపు 9 నెలల నుంచి గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ వాడకంలో లేదు. గ్రామంలో ఎవరి చెత్త వారు ఇంటి ఎదుట కాల్చేస్తున్నారు. ప్రస్తుతం పనిచేయక చెట్ల పొదల మధ్య నిరుపయోగంగా ఉన్న గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌కు మరమ్మతులు చేయించారు. బుధవారం నుంచి గ్రామంలో చెత్తను సేకరిస్తామని ఎంపీఓ గోపి, కార్యదర్శి కృష్ణవేణి తెలిపారు.

సృజనకు పునాది పుస్తకాలు..

● తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరీ శంకర్

సెమినార్‌లో మాట్లాడుతున్న గౌరీ శంకర్

కోదాడ, డిసెంబర్ 17 : ఒక మంచి పుస్తకం జీవితాన్ని మార్చేస్తుందని, సృజనకు పుస్తకాలే పునాది అని తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ అధ్యక్షుడు జూలూరు గౌరీ శంకర్ అన్నారు. కోదాడ కేఆర్ఆర్ జూనియర్ కళాశాలలో మంగళవారం సృజనకు పునాది.. పుస్తకాలు అనే అంశంపై నిర్వహించిన సెమినార్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. సమాజ లోతు పాతులను విశ్లేషించి శాస్త్రీయ దృక్పథాన్ని అందించే ఒక పుస్తకం దేశ దశదిశను మారుస్తుందన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తన జ్ఞానంతోనే దేశంలోని అట్టడుగు వర్గాల జాతుల విముక్తిని చేశారని తెలిపారు. పుస్తకాలు చదువుకున్న నాయకులు తన దేశానికి ఆలోచనలతో వ్యవస్థను శక్తివంతంగా తీర్చిదిద్దుతారని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ రమణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సెమినార్‌లో అధ్యాపకులు వేముల వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, ప్రభాకర్‌రెడ్డి, రమేశ్, రాజేశ్ రత్నకుమారి, రమేశ్‌బాబు, గోపికృష్ణ పాల్గొన్నారు.

నూతనకల్ మండల ఓటరు జాబితా విడుదల

నూతనకల్ ; డిసెంబర్ 17 : త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మండలంలోని 17 గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఓటరు జాబితాను ఎంపీడీఓ సునీత మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని 166 పోలింగ్ స్టేషన్లలో పురుష ఓటర్లు 14,398,
మహిళలు 14,435 మంది మొత్తం 28, 833 మంది ఉన్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శశికళ తదితరులు ఉన్నారు

రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

పెన్షనర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీతారామయ్య

సీనియర్ పెన్షనర్లను సన్మానిస్తున్న సంఘం నాయకులు

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 17 :రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని, ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం గడుస్తున్నా 1వ తేదీన పెన్షన్‌లు ఇవ్వడం తప్ప ఈహెచ్ఎస్, పీఆర్‌సీ, పెండింగ్ డీఏలు ఇవ్వడం లేదని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్.సీతారామయ్య అన్నారు. సూర్యాపేటలోని కిరాణ అండ్ ఫ్యాన్సీ మర్చంట్స్ భవనంలో మంగళవారం నిర్వహించిన జాతీయ పెన్షనర్ల దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా 90మంది సీనియర్ పెన్షనర్లకు పూలమాలలు, మెమోంటోలతో సన్మానించారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా డీటీఓ ఎస్.రవికుమార్, సుధాబ్యాంకు ఎండీ పెద్దిరెడ్డి గణేశ్, నాగార్జున డీసీబీ బ్యాంకు మేనేజర్ బి.రాంబాబు, కె.రవీందర్‌రెడ్డి, ఎండీ దేవదానం, సంఘం జిల్లా కోశాధికారి ఎస్ఏ హమీద్‌ఖాన్, సూర్యాపేట మండల అధ్యక్షుడు డి.శ్యాంసుందర్‌రెడ్డి, ఎస్.నాగేశ్వర్‌రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన విజయవంతం చేయాలి : డీఈఓ

మాట్లాడుతున్న జిల్లా విద్యాధికారి అశోక్

కోదాడటౌన్, డిసెంబర్ 17 : సూర్యాపేట జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన – 2024ను విజయవంతం చేయాలని జిల్లా విద్యాధికారి కె. అశోక్ కోరారు. కోదాడ పట్టణంలోని సీసీఆర్ స్కూల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 19, 20వ తేదీల్లో సీసీఆర్ స్కూల్ కోదాడలో సైన్స్ ఫెయిర్ నిర్వహించనున్నట్లు తెలిపారు. నిర్వహణ కోసం 23 కమిటీలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి దేవరాజు, ఎంఈఓలు, ఎండీ సలీంషరీఫ ఎస్. శ్రీనివాస్‌రావు, వివిధ కమిటీల కన్వీనర్లు, కో కన్వీనర్లు, సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభతో దేశాభివృద్ధి

అర్వపల్లి, డిసెంబర్ 17 : విద్యార్థులు దేశభక్తిని అలవర్చుకొని తమ ప్రతిభతో విద్యను విజ్ఞానాన్ని పొందాలని గిన్నిస్ వరల్డ్ రికార్డు గ్రహీత, రచయిత, పర్యావరణవేత్త డాక్టర్ పెండెం కృష్ణకుమార్ అన్నారు. తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం దేశ నాయకుల శాస్త్రవేత్తల చిత్రపటాలు, మెడికల్ కిట్టు, వాటర్ క్యాన్, ప్రపంచ, ఇండియా, తెలంగాణ మ్యాప్‌లు, ఆట వస్తువులు, బ్యాగ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించేందుకు ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్స్‌ని వాడకుండా క్లాత్ సంచులను ఉపయోగించాలని తెలిపారు. మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ కుంభం ప్రభాకర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వానికి జ్ఞానోదయం కలిగించాలి

● అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన బీఆర్ఎస్ శ్రేణులు

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 17 : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి జ్ఞానోదయం కలిగించాలంటూ బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ఆదేశాలతో సూర్యాపేట జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు మంగళవారం స్థానిక ఖమ్మం క్రాస్‌రోడ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, మాజీ గ్రంథాలయ అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ లగచర్ల గిరిజన రైతులపై అక్రమ కేసులు బనాయించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు విలాసవంతమైన టూర్లలో ఊరేగుతున్నారని విమర్శించారు. మాజీ ఎంపీపీ నెమ్మాది భిక్షం, మాజీ జడ్పీటీసీ జీడి భిక్షం, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, ఆత్మకూర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తూడి నర్సింహారావు, బత్తుల రమేశ్, కొణతం సత్యనారాయణరెడ్డి, ముద్దం కృష్ణారెడ్డి, ముదిరెడ్డి అనిల్‌రెడ్డి, చింతలపాటి మధు, వీరస్వామి, కిషన్‌నాయక్, శ్రీనివాస్‌రెడ్డి, ఈదుల యాదగిరి, షకీల్, మీనయ్య పాల్గొన్నారు.

తిరుమలగిరి : పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాకులు వినతి పత్రం అందించారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీశ్‌కుమార్, దుపటి రవి, యాకూబ్‌నాయక్, కందుకూరి బాబు, అంజయ్య, నాగరాజు పాల్గొన్నారు.

చింతలపాలెం : మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ మండల నాయకులు వినతి అందించారు. పార్టీ మండల అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రావు, నాయకులు వెంకటరెడ్డి, సత్యం, నరేశ్, శేషు, అంకిరెడ్డి, బాబు, మోహనరావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండలంలోని కీతవారిగూడెంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. బీఆర్ఎస్ నాయకులు మండవ నాగేశ్వరరావుగౌడ్, అమరగాని లక్ష్మణ్, గోపాలదాసు హుస్సేన్, పిడమర్తి గోపి పాల్గొన్నారు.

కోదాడ టౌన్ : కోదాడలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు షేక్ నయూమ్ ఆధ్వర్యంలో నాయకులు ఆందోళన నిర్వహించారు.

మద్దిరాల : అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎస్ఏ రజాక్, నాయకులు

మున్సిపాలిటీ నుంచి ర్యాలీగా బయల్దేరి అంబేద్కర్ విగ్రహం వద్ద వినతిపత్రం అందజేశారు. లీగల్ సెట్ అడ్వకేట్ పాలేటి నాగేశ్వర్‌రావు, కౌన్సిలర్స్ మేదర లలిత, మామిడి రామారావు, చింతల నాగేశ్వర్‌రావు, దొంగరి శ్రీను, కర్ల సుందర్‌బాబు, బొజ్జ గోపి, షేక్ అబ్బుకర్, ఎండీ ఇమ్రాన్ ఖాన్, చలిగంటి వెంకట్, జానీఆర్ట్స్, గొర్రె రాజేశ్, అన్నెపాక కోటేశ్, గంధం శ్రీను, సిద్దెల రాంబాబు, షేక్ నిజామ్, షేక్ దస్తగిరి నరమనేని శ్రీనివాస్, బీపీఎల్ జాని, షేక్ నిస్సార్, సయ్యద్ నసీర్, మాడుగుల రాహుల్, కర్ల శివాజీ పాల్గొన్నారు.

మోతె : అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నడిగూడెం : మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బోనగిరి ఉపేందర్, జిల్లా ఉద్యమ నాయకులు అనంతుల మహేష్‌గౌడ్, బొల్లం శ్రీనివాస్, జలీల్, దున్నా ప్రవీణ్, దున్న రవి, బుడే సాహెబ్, గోలి వెంకన్న, శ్రీరాముల శేషు, రాజుల కృష్ణమూర్తి, గునుగుంట్ల నరేశ్ పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల పరిధిలోని గానుగుబండలో బీఆర్ఎస్ శ్రేణులు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య, గుండగాని రాములు గౌడ్, గుండగాని దుర్గయ్య గౌడ్, కంచర్ల కుశలవ

నూతనకల్ : అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తుంగతుర్తి : అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

హుజూర్‌నగర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


తిరుమలగిరి : అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చింతలపాలెం : మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పరమేశ్, సోమయ్య, దాసు, ముత్తయ్య, వీరయ్య పాల్గొన్నారు.

మోతె : మండల కేంద్రంలో బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శీలం సైదులు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మద్ది సుదన్‌రెడ్డి, జిల్లా నాయకులు, ఏలూరు వెంకటేశ్వర్‌రావు, మాజీ సర్పంచ్ గుండాల రంగులు, నాయకులు, జిల్లేపల్లి ముత్తయ్య, వెంకటరెడ్డి, సుధాకర్, నరేశ్, నరేశ్, వెంకటేశం పాల్గొన్నారు.

నూతనకల్ : మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య, బత్తుల విద్యాసాగర్, మొగుళ్ల వెంకన్న, మూరగుండ్ల సైదులు, ఉప్పల వీరుయాదవ్, ఏనుగ కర్ణాకర్‌రెడ్డి, పులుసు లింగమల్లయ్య, సురేందర్, అశోక్, శ్రావణ్, ముత్తయ్య, లింగయ్య, ఉప్పులయ్య తదితరులు ఉన్నారు.

గరిడేపల్లిలో

మద్దిరాల : అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎస్ఏ రజాక్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. నాగెల్లి శ్రవణ్‌కుమార్, వడ్డాణం మధుసూదన్, తిర్మల్‌రావు, సూరారపు రాజు, భూసాని ఉమామహేశ్వర్, బీఎస్ ముదిరాజ్, మల్లాల నర్సయ్య పాల్గొన్నారు.

జాతీయ స్థాయి ఇంటాక్ క్విజ్‌లో తేజ విద్యార్థుల ప్రతిభ

కోదాడ రూరల్, డిసెంబర్17 :న్యూఢిల్లీలోని ఇంటాక్ కేంద్ర కార్యాలయంలో మంగళవారం పాఠశాల విద్యార్థులకు జాతీయ స్థాయి క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా 25 పాఠశాలలు పాల్గొనగా పోటీలో కోదాడకు చెందిన తేజ పాఠశాల విద్యార్థులు ధరావత్ నితీశ్‌రాజ్(8వ తరగతి), నోముల సృజన్ గుప్త(9వ తరగతి) తృతీయ స్థానం సాధించినట్లు ప్రిన్సిపాల్ ఉస్తేల రమాసోమిరెడ్డి తెలిపారు.

స్టడీ మెటీరియల్స్ పంపిణీ

మద్దిరాల, డిసెంబర్ 17 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి గద్దె సత్యనారాయణ టెన్త్ విద్యార్థులకు రూ. 5 వేలు విలువ చేసే స్టడీ మెటీరియల్‌ను ప్రధానోపాధ్యాయుడు తండు వెంకటనారాయణ చేతుల మీదుగా అందజేశారు.

ట్రాన్స్‌కో తనిఖీలు

అర్వపల్లి, డిసెంబర్ 17 : మండలంలో వివిధ గ్రామాల్లో మంగళవారం ఫీల్డ్ ఇంటెన్సీ ఇన్స్పెక్షన్ ఏఈలు 12 బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించారు. 373 హౌస్ సర్వీసులను తనిఖీ చేసి 22 సర్వీసులు మీటర్ లేకుండా కరెంటు వాడుతున్నారని ధ్రువీకరించారు. వారి వెంట డీఈఈడీపీ స్వామి నాయక్, ఏడీఈ రామునాయక్, ఎస్ఈ ఫ్రాంక్లీన్, ఏఈ శ్రీకాంత్ ఉన్నారు.

మిరప తోటను ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

నాగారం, డిసెంబర్ 17 : మండల కేంద్రానికి చెందిన బొబ్బలి కనకయ్య తన వ్యవసాయభూమిలో సాగు చేసిన ఒక ఎకరం మిర్చి పంటకు గుర్తు తెలియని దుండగులు మిర్చి తోటకు గడ్డిమందు పిచికారీ చేసి ధ్వంసం చేశారు. పంట విలువ మూడు లక్షల వరకు ఉంటుందని రైతు కనకయ్య ఆవేదన వ్యక్తం చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

21న మేళ్లచెర్వు మండల సర్వ సభ్య సమావేశం

మేళ్లచెర్వు, డిసెంబర్ 17 : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్ అధ్యక్షతన ఈ నెల 21న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఖాజా అజ్గర్ అలీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి అన్ని శాఖల మండల స్థాయి అధికారులు హాజరుకావాలని పేర్కొన్నారు.

ఇండ్లల్లో చోరీపై విచారణ

నాగారం, డిసెంబర్ 17 : మండల పరిధిలోని నాగారం బంగ్లా గ్రామంలో సోమవారం పట్టపగలు రెండు ఇండ్లలో జరిగిన చోరీ కేసులో ఎస్ఐ సమక్షంలో క్లూస్ టీం మంగళవారం విచారణ చేపట్టారు. రెండు ఇండ్లలో జరిగిన చోరీల్లో కన్నెబోయిన కేశవులు ఇంట్లో రూ.17వేలు, గంట మల్లయ్య ఇంట్లో నాలుగు గ్రాముల బంగారం, 20 తులాల వెండి, రూ.5వేలు అపహరణకు గురైనట్లు ఎస్ఐ ఐలయ్య తెలిపారు.

అక్రమంగా డంప్ చేసిన ఇసుక సీజ్

మద్దిరాల, డిసెంబర్ 17 : మండలంలోని ముకుందాపురంలో పాలేరు వాగు నుంచి ఇసుక తోడి అక్రమంగా ఏర్పాటు చేసుకున్న డంపులను మంగళవారం తాసీల్దార్ అమీన్‌సింగ్ తనిఖీ చేసి సీజ్ చేశారు. సమ్మక్క–సారక్క గద్దె సమీపాన, ముత్యాలమ్మ బండ వద్ద 50 నుంచి 60 ట్రాక్టర్ల ఇసుకను పంచనామ నిర్వహించి గ్రామ కార్యదర్శికి అప్పగించినట్టు తెలిపారు.

ఉద్యోగ నియామకానికి దరఖాస్తులు

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 17 : సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కాంట్రాక్టు ప్రాతిపదికన పని చేసేందుకు పలు ఉద్యోగాల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసుపత్రిలో మెడికల్ ఆఫీసర్ 1, కౌన్సిలర్ 1, ఫార్మాసిస్టు 1, డేటా మేనేజర్1 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, అర్హత, దరఖాస్తు, వేతనంతో పాటు పూర్తి వివరాలకు https://Suryapet.Telangana.gov.in/ వెబ్‌సైట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని పేర్కొన్నారు. పూర్తి చేసిన దరకాస్తులను ఏఆర్‌టీ సెంటర్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఈ నెల 17నుంచి 26వరకు సమర్పించాలని,. ఈ ఉద్యోగాలు పూర్తిగా కాంట్రాక్టు ప్రాతిపదికన ఉంటాయని తెలిపారు.

నేడు వాహనాల వేలం పాట

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 17 : వాహనాల వేలంపాటను బుధవారం నిర్వహించనున్నట్లు సూర్యాపేట ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ మల్లయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సూర్యాపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని వివిధ కేసుల్లో పట్టుబడి, సీజ్ చేసిన 8 వాహనాలు టీవీఎస్ ఎక్సెల్ 4, హీరో హోండా స్ప్లెండర్ 2, హీరో హెచ్ఎఫ్ డీలక్స్ 1, హీరో గ్లామర్ 1ని బుధవారం సూర్యాపేట ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లో జిల్లా ఎక్సైజ్ అధికారి లక్ష్మణ్‌నాయక్ ఆధ్వర్యంలో బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వేలంపాటలో పాల్గొనే వారు ఉదయం 9గంటలకు స్టేషన్‌లో ముందుగా ధరావతు చెల్లించాలన్నారు.

నేడు దక్కన్‌లో ఉచిత వైద్యశిబిరం

పాలకవీడు డిసెంబర్17 : మండలంలోని భవానీపురం దక్కన్ ఫ్యాక్టరీ ఆవరణలో నేడు ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు సీజీఎం నాగమల్లేశ్వరావు మంగళవారం విలేకరులకు తెలిపారు. బుధవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు బాలాజీ మల్టీ ఆసుపత్రి మిర్యాలగూడ వారిచే ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని చెప్పారు. ఉచితంగా మందులు అందజేస్తారని తెలిపారు.

చెక్‌పోస్టు వద్ద బాధ్యతగా విధులు నిర్వహించాలి

● అదనపు కలెక్టర్ రాంబాబు

చింతలపాలెం :చెక్‌పోస్టును తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్ రాంబాబు

మఠంపల్లి, డిసెంబర్ 17 : చెక్‌పోస్టు వద్ద రెవెన్యూ సిబ్బంది, పోలీస్ అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాలని అదనపు కలెక్టర్ రాంబాబు సూచించారు. మండలంలోని మట్టపల్లి కృష్ణానది వద్ద ఉన్న అంతర్రాష్ట్ర చెక్‌పోస్టును డీఎస్ఓ రాజేశ్వర్, ఆర్డీఓ శ్రీనివాసులు కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణకు లారీలు వస్తే తనిఖీ చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా పిడుగురాళ్ల నుంచి ధాన్యం లారీ అక్రమంగా మట్టపల్లి చెక్‌పోస్టును దాటి రావడంతో అధికారులు పట్టుకుని ఆపేశారు. లారీ పిడుగురాళ్ల నుంచి మిర్యాలగూడకు వెళ్తున్నట్లు ధ్రువీకరించారు. కార్యక్రమంలో తాసీల్దార్ మంగా రాధోడ్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గిరి, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన నాణ్యతలో రాజీపడొద్దు

అనంతగిరి : విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన నాణ్యతలో రాజీపడొద్దని జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు ఉపాధ్యాయులకు సూచించారు. మండలంలోని గోండ్రియాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థుల ఆరోగ్యానికి ప్రాధాన్యతను ఇవ్వాలని మండల విద్యాధికారి శ్రీనివాస్‌రావుకు సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణలోని అంగన్వాడీ సెంటర్‌ను, గోండ్రియాలలో ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఆయన వెంట జిల్లా సివిల్ సప్లై అధికారి రాజేశ్వర్‌రావు, ఆర్డీఓ సూర్యనారాయణ, కోదాడ, అనంతగిరి తాసీల్దార్లు వాజీద్ అలీ, హిమబిందు ఉన్నారు.

మోడల్ స్కూల్ టీచర్ల నిరసన

నిరసన వ్యక్తం చేస్తున్న మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు

పెన్‌పహాడ్, డిసెంబర్ 17 : మోడల్ స్కూళ్లలో పని చేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని మంగళవారం అనాజిపురం మోడల్ స్కూల్ ఉ